సంపుటి :02 సంచిక :65 పేజీలు :06

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

వెల ₹5

బుధవారం 23, ఏప్రిల్ 2025

## చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ..

05

- మీటింగ్‌కు వరంగల్ వేదికవడం గర్వకారణం
- కాంగ్రెస్ అరాచక పాలనను ఇక్కడి నుంచే ఎండగడుదాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎల్కతుర్తిలో సభా ఏర్పాట్లు పరిశీలన
- విజయవంతం కోసం నేతలకు దిశానిర్దేశం





## హై టెన్షన్


05

అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లా సరిహద్దు కర్రెగుట్టపై మావోయిస్టు కీలక నేతలతోపాటు పెద్ద సంఖ్యలో దళాలు తలదాచుకున్నాయనే సమాచారంతో భద్రతా దళాలు మూడు రోజులుగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచి సుదీర్ఘంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రేపటి వరకు పోలీసులు గుట్టలపైకి చేరుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన మూడు హెలికాప్టర్లు భద్రతా బలగాలకు ఆహారం, నీరు సరఫరా చేస్తుండగా, డ్రోన్ల సహాయంతో వారికి అందజేస్తున్నారు. మొత్తం కర్రెగుట్టలను జల్లెడపడుతూ పోలీసులు ముందుకు కదులుతుంటడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే పలుచోట్ల బాంబుల మోతమోగుతున్నట్లు గుట్టపై ఉన్న 12 గ్రామాలతోపాటు చుట్టపక్కల ఉన్న ఆదివాసీ గూడేల ప్రజలు భయాందోళనతో వణికిపోతున్నారు. ఈక్రమంలోనే కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. మావోయిస్టు దళాలు పారిపోకుండా రెండు జిల్లాల్లోనూ కేంద్ర, రాష్ట్ర బలగాలు మోహరించారు. మరోపక్క భద్రతా బలగాల దాడిని పౌర హక్కుల నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

### అష్టదిగ్బంధంలో కర్రెగుట్టలు

- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ బోర్డర్‌లో యుద్ధవాతావరణం
- రెండో రోజూ జల్లెడపడుతున్న వేలమంది భద్రతా బలగాలు
- 150 కిలోమీటర్లు భారీగా మోహరించిన పోలీసులు
- మూడు హెలీకాప్టర్లు, డ్రోన్లతో వీరికి ఆహారం, నీరు సరఫరా..
- రేపటి కల్లా టార్గెట్ స్థలానికి చేరుకునే అవకాశం
- ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ
- భయంతో వణికిపోతున్న ఆదివాసీ గ్రామాలు
- కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో హైఅలర్ట్
- దళాలు పారిపోకుండా రెండు జిల్లాల్లోనూ కేంద్ర, రాష్ట్ర బలగాలు





## ఇల్లీగల్ మర్డర్స్

- ప్రాణంతీస్తున్న వివాహేతర సంబంధాలు
- రోజురోజుకూ పెరుగుతున్న హత్యలు
- సంచలనం సృష్టిస్తున్న వరుస ఘటనలు
- నిన్న ఉమ్మడి జిల్లాలో రెండు కేసులు

04

## ఏసీబీలో వలలో ముగ్గురు లంచావతారులు


04

పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు, వనపర్తి జిల్లాలో ఒకరు..

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారులు










## కేటీఆర్ చేతుల మీదుగా సీడీ ఆవిష్కరణ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లె గ్రామానికి చెందిన సింగర్ గూడపు హర్ష వర్ధన్ పాడిన ఓరుగల్లు మహాసభ కి పోదాం పదరా అనే పాట సీడీని బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాట రచన కల్లేపల్లి సతీష్ మ్యూజిక్ కిట్టు కీస్ డీఓపీ ఎడిటింగ్ వర్షిత్ బామర్ సహకారంతో నవీన్ చిట్యాల మండల్ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఈ పాటని అక్కి ట్యూన్స్ అనే యూట్యూబ్ ఛానల్ లో అప్లోడ్ చేశారు.

## పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి..!!

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్

### కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాల పనుల పరిశీలన

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో వచ్చేనెల మే 15వ తేదీ నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాల కు సంబంధించిన పనుల్లో వేగం పెంచాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరంలో జరుగుతున్న పనులను సంగీత నాటక అకాడమీ చైర్మన్ పుంజాల అలేఖ్యతో కలిసి శైలజ రామయ్యర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాళేశ్వరంలో కలియ తిరుగుతూ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. పనులను క్యాజువల్ గా తీసుకోవద్దని సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లు ను ఆదేశించారు.



# కవల పిల్లలకు కవల మార్కులు

అక్షరదర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణానికి చెందిన ఎండీ అక్బర్ పాషా, తాహెరల కవల పిల్లలు సమ్రీన్, శాజియాకు ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో సమాన మార్కులు వచ్చాయి. ఎంపీసీ విభాగంలో ఇరువురు 461 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఎండి అక్బర్ నర్సంపేట పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తూ తమ కవల పిల్లలను కాకతీయ కళాశాలలో ఇంటర్ విద్యను చదివిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినులు మాట్లాడుతూ భవిష్యత్ లో మంచి ఉద్యోగాలు సంపాదించి మా తల్లిదండ్రుల పేర్లను నిలబెడతామని తెలిపారు.



## హసన్ పర్తి కేజీబీవీకి స్టేట్ ర్యాంక్

### ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

అక్షరదర్బార్, హసన్ పర్తి: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం బీమారంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలోని విద్యార్థులు రికార్డు సృష్టించారు. మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఎంపీహెచ్ డబ్ల్యూ మొదటి సంవత్సరం విద్యార్థిని జే. సాయిప్రియ 500 మార్కులకు 497 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. అలాగే ఎంపీహెచ్ డబ్ల్యూ రెండవ సంవత్సరంలో హరిప్రియ 1000 గాను 977 మార్కులతో కాలేజీలో ప్రథమ స్థానం, ఎస్.కావేరీ 969 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించారు. కాగా, సీఈసీ ఫస్ట్ ఇయర్ లో బీ. ఆశా ప్రజ్వల 465 మార్కులతో ప్రథమ స్థానం, ఎస్.స్వప్న 461 మార్కులతో సెకండ్ పొజిషన్ లో నిలువగా., సీఈసీ సెకెండ్ ఇయర్ లో జీ.రజినీ 934 మార్కులతో కాలేజీ టాపర్ గా, పూజిత 930 మార్కులతో సెకండ్ స్థానంలో ఉన్నారు. మొత్తంగా మొదటి సంవత్సరంలో 15 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు, రెండవ సంవత్సరంలో 20 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించి కళాశాలకే వన్నె తెచ్చారు. కాగా, హసన్ పర్తి కేజీబీవీ లోని విద్యార్థుల ప్రతిభకు ఎస్వో స్వప్న మురిసిపోతూ విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, పేదరికం నుంచి వచ్చే వాళ్లే ఎక్కువగా ఉన్నా అనుకున్న స్థాయిలో ప్రతిభ కనబరిచి పేరు నిలిపారని మెచ్చుకున్నారు. స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చిన సాయిప్రియను ప్రత్యేకంగా అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

# సమస్య ఉంటే నా దృష్టికి తేండి

### ఆత్మీయ సమావేశంలో వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య ఉంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. అర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆర్మ్డ్ రిజర్వ్ తో పాటు హోంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలను తెలుసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత పరిపాలన విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్ధతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని. మీకు ఏదైనా సమస్య ఉంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించబడుతాయని. మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, ఆర్ఐ పాల్గొన్నారు.

# ఆర్ వీ టూర్స్, ట్రావెల్స్ సంస్థ ఆఫీస్ ప్రారంభం

### సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పీవీఆర్



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ కిషన్ పుర వద్ద పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా జీఎంఆర్ అండ్ జీఎస్ కాంప్లెక్స్ లో కొత్తగా ఏర్పడిన ఆర్ వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరంగల్ బ్రాంచ్ ని ట్రై సిటీస్ వెలమ సహకార సంఘం అధ్యక్షుడు పిన్నింటి వెంకటేశ్వర్ రావు బుధవారం ప్రారంభించారు. టూరిజంలో దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో దేశంలో ట్రావెల్ సంస్థల్లో ఒకటిగా నిలిచిన ఆర్ వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ సేవలను మరింత విస్తరింపజేసే దిశగా బుధవారం ఏకకాలంలో తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా 6 కార్యాలయాలను ప్రారంభించింది. వీటిలో ఇది ఒకటి. వరంగల్, కర్నూల్, ఖమ్మం, భీమవరం, ఒంగోలు, రాజమండ్రి కేంద్రంగా నూతన కార్యాలయాలను ఈ సంస్థ ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కరీంనగర్ కేంద్రంగా ఈ సంస్థ కార్యాలయాలు పనిచేస్తున్నట్లు సంస్థ చైర్మన్ ఆర్ వీ రమణ వెల్లడించారు. కాశి, అయోధ్య, అమర్నాథ్, చార్ధామ్, ముక్తినాథ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ వంటి అనేక దేశీయ యాత్రలతో పాటు దుబాయ్, సింగపూర్, మలేషియా, కంబోడియా, వియత్నం, యూరప్, ఆస్ట్రేలియా, టర్కీ, బాక్ వంటి అనేక విదేశీ యాత్రలను తక్కువ ధరలో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కాశి- అయోధ్య 3 నైట్స్, 4 డేస్ విమాన ప్యాకేజీని రూ.21,999 కి హైదరాబాద్, బెంగళూరు నుంచి అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. తక్కువ ధరలో యాత్రలను ఆస్వాదించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖులు పలువురు పాల్గొన్నారు. పిన్నింటి వెంకటేశ్వరరావు సహా పలువురు ప్రముఖులు సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ డెడ్ లైన్ 30

- ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి
- శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద




అక్షరదర్బార్, వరంగల్: ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నివేదికల ననుసరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయుట, పరిశీలించుటకు ఎంపీడీవోలు, ఎఈ, ఏఓ, ఎంపీవోలను టీంగా ఏర్పాటు చేసిన బృందానికి పర్యవేక్షణ అధికారిగా మండలాల ప్రత్యేక అధికారులు ఉంటారని, జిల్లాలోని 11 మండలాలతో పాటు మున్సిపాలిటీలను కలిపి మొత్తం 86 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని, ఈ మొత్తం ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ వెరిఫికేషన్ టీంలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు ఐడి కార్డ్స్, క్యాప్స్ అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హౌసింగ్ పీడీ గణపతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసూన రాణి, జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడి అనాగరిక చర్య

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం
- జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ నవీన్ రావు



అక్షర దర్బార్, మరిపెడ: జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అమానవీయ ఘటన హృదయ విదారకంగా ఉందని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. గురువారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నాగరిక ప్రపంచంలో అనాగరికమైన దాడికి పాల్పడిన ఉగ్రవాదులు 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారాన్నారు. మృతుల కుటుంబాలకు తీరని వేదన మిగిలిందని బాధిత కుటుంబాలకు తీవ్రమైన సంతాపం తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న అణిచివేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రముకలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మొగుళ్ళపల్లి ఎంపీడీవో గా

# సుభాష్ చంద్రబోస్



అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: మొగుళ్లపల్లి ఎంపీడీవో గా యు సుభాష్ చంద్రబోస్ బుధవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. గతంలో నిజామాబాద్ నుంచి మొగుళ్ళ పెల్లికి ఎంపీఓ గా బదిలీపై వచ్చిన. యు సుభాష్ చంద్రబోస్ వారం రోజుల క్రితం మొగుళ్లపల్లి ఎంపీడీవో హుస్సేన్ మృతి చెందడంతో ఆయన స్థానంలో చిట్యాల ఎంపడివో రామకృష్ణకు ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చారు. ఆయన మొగుళ్ళ పల్లి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టడం సుముఖంగా లేకపోవడంతో.. మొగుళ్ళ పల్లిలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న యు సుభాష్ చంద్రబోస్ కు ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు ఇచ్చారు. దీంతో మొగుళ్ళ పల్లి ఇన్చార్జి ఎంపీడీవోగా యు సుభాష్ చంద్రబోస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.



# ఉగ్రవాదులను మట్టుపెట్టాలి..

**బీజేవైఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం**

అక్షర దర్బార్, చిట్యాల : ఉగ్రవాదులెవరిని విడిచిపెట్టకుండా మట్టుపెట్టాలని కోరుతూ బుధవారం చిట్యాల మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడి కార్డులు చూసి, ఇంకా నిర్ధారణ కోసం వారి ప్యాంట్ విప్పి చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వాళ్లను కాల్చి చంపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల రాజు, అజయ్, రవీందర్, రాజేష్, సదానందం, సురేశ్, ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళిక లేకుండా నిర్మిస్తున్న

# మిల్క్ పార్లర్..

**ఆర్టీసీ బస్సుకు వినతి పత్రం ఇచ్చిన సీనియర్ సిటిజన్**

అక్షర దర్బార్, పరకాల : అక్షర దర్బార్ పత్రికలో ప్రచురితమైన ఆదాయం కోసం ప్రాణాలతో చెలగాటం అనే వార్త కథనానికి పరకాల పట్టణంలోని ప్రజలు స్పందిస్తూ పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ ను ప్రశ్నిస్తున్నారు. అయినా పరకాల డిపో మేనేజర్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయనపై పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని పలువురు అక్షర దర్బార్ పత్రిక విలేఖరికి తెలిపారు. బుధవారం పరకాల పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ మార్త బిక్షపతి పరకాల పట్టణ ఆర్టీసీ డిపో మేనేజర్ కు మిల్క్ పార్లర్ ను బస్టాండ్ లోపల ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే ఆర్టీసీ డిపో మేనేజర్ తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. డిపో మేనేజర్ తీసుకోకపోవడంతో ఆ సీనియర్ సిటిజన్ నిరసనగా వినతి పత్రాన్ని పరకాల ఆర్టీసీ బస్టాండ్ లో బస్సుకు ఇవ్వడం జరిగింది.



ఆర్టీసీ బస్సుకు వినతిపత్రం ఇస్తున్న మార్త బిక్షపతి



02

ఆదాయం కోసం

ప్రాణాలత

చెలగాట

...్ నిర్ణయం ప్రయాణికుల
...రే ప్రమాదం నెలకొంది.
...కాల పట్టణంలోని
కొత్తగా ఏర్పాటు చేస్తున్న
...స్పదమవుతోంది.
...శించే టర్నింగ్ వద్ద
...ణం ఏర్పాటు చేయడం
...ు మండిపడుతున్నారు.
...నా కొనుగోలు
...స్ చేయాల్సిందే. దీంతో
...వకాశం ఉందని
...న వ్యక్తం చేస్తున్నారు.
...వగాహన లేమితో ఆర్టీసీ
...స్తున్నారని, కొత్త
...్నారని ఆగ్రహం వ్యక్తం
...ర్బార్, పరకాల

- ఆర్టీసీ అధికారుల అనాలోచిత ...
- పరకాల బస్టాండ్ ఆవరణలో ని...
- బస్సులు లోనికి ప్రవేశించే టర్ని...
- తీవ్రంగా మండిపడుతున్న ప్రయ...
- డేంజర్ జోన్‌లో అనుమతి ఎలా
- మరో చోటకు మార్చాలంటూ డి...

అక్షర దర్బార్ లో ప్రచురితమైన కథనం..

# ఆర్టీసీ ప్రాంగణంలో ప్రమాదాలు జరిగితే డిపో మేనేజర్ దే బాధ్యత..

**సీనియర్ సిటిజన్ మార్త భిక్షపతి.**

పరకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎంట్రన్స్ లో ప్రణాళికలు లేకుండా ఆర్టీసీ తమ సొంత నిర్ణయాలతో మిల్క్ పార్లర్ ను నిర్మిస్తుందని ఈ నిర్మాణంతో రాబోయే రోజుల్లో ప్రజలకు తీవ్ర ప్రమాదలు జరిగే అవకాశం ఉందని పరకాల పట్టణ సీనియర్ సిటిజన్ బిక్షపతి పేర్కొన్నారు. మార్త బిక్షపతి మాట్లాడుతూ ఆర్టీసీ సరైన ప్రణాళిక లేకుండా నిర్మిస్తుందని, మిల్క్ పార్లర్ ను బస్టాండ్ లోపల ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే అతడు వినతిపత్రం తీసుకోకుండా తనకిష్టమైనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరకాల పట్టణంలో ఎప్పుడైనా ప్రమాదాలు జారితే ఆ ప్రమాదాలకు ప్రస్తుతం ఉన్న డిపో మేనేజర్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నిర్మాణం లో డిపో మేనేజర్ కు ఉన్న శ్రద్ధ ఏమిటో ఆర్టీసీ పైఅధికారులు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. డిపో మేనేజర్ వినతిపత్రం తీసుకోకపోవడంతో పరకాల బస్టాండ్ లో ఆర్టీసీ బస్సుకు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



అక్షర దర్బార్, చిట్యాల : ఆడుకుంటున్న చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చిట్యాల మండలంలోని జడలు పేట గ్రామ శివారు గాంధీనగర్ లో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథను ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీనగర్ కు చెందిన రత్న రమేష్ కూతురు నైనిషా ఉదయం ఆడుకుంటుండగా మూడు వీధి కుక్కలు నైన్షా పై దాడి చేశాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన పాపను స్థానిక సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కాగా ఊర్లో వీధి కుక్కలు తీవ్ర స్థాయిలో పెరిగిపోయి విచ్చలవిడిగా దాడులు చేస్తూ పశువులు, మనుషులను గాయపరుస్తున్నాయని గ్రామస్తులు ఆరోపించారు.

# గీత కార్మికుడికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని కంటాయపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ పల్లె దేవమ్మ కుమారుడు పల్లె యాకయ్య (40) గీత కార్మికుడు వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రస్తుతం హన్మకొండలోని గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తొర్రూరు బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, ఆరవ వార్డు అధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

అక్షర దర్బార్, నర్సంపేట : కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జిల్లాస్థాయిలో ఇంటర్మీడియేట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఖానాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖానాపురం కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో పిన్నింటి యశ్వంత్ రెడ్డి 466/470, సంవత్సరంలో ఇరబోయిన ఉమామహేశ్వర్ 978 /1000 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారు. ఈ విద్యార్థులను నోడల్ ఆఫీసర్ శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారులు హనుమకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సదానందం, శోభ, తిరుపతమ్మ రవికుమార్, విజయకుమార్, సదానందం, రమాదేవి ,సంజీవ, రాజేష్, సంతోష్, కుమార్ కృష్ణమూర్తి, సుధీర్ కుమార్, కేశవరెడ్డి, నాగశ్రీ ,అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఒకేషనల్‌లో ఎస్ఆర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నర్సంపేట, అక్షర దర్బార్ : ఇంటర్మీడియట్ ఒకేషనల్ పరీక్ష ఫలితాలలో నర్సంపేట లోని ఎస్సార్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయి స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపీహెచ్ డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో నూనావత్ అనూష 972, భుక్య శైలు 957, అజ్మీరా అంజలి 949 , గుగులోతు బిందు 935, ఎం ఎల్ టి మండల ప్రవళిక 864 ఎం 1st ఇయర్ ఎల్ టి గ్రూప్ లో గోనెల బ్రాహ్మణి 483, ఈ టీ గ్రూప్ లింగాల వైష్ణవి 482 , పొన్నం హాసిని 467, ఎంఎల్ టి జరుపుల తిరుపతి 461 ఎంపీహెచ్ డబ్ల్యు గిరికత్తుల వర్షిని 459, ఎక్కాల బన్నీ 458, మూనావత్ సంగీత ఈటీ గ్రూప్ 455, మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ తెలిపారు. సాధించిన విద్యార్థులను లెక్చరర్స్ ను కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీర సూరయ్య, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, నునావత్ రమేష్, జాటో సునీత, ధరావత్ దేవ్ సింగ్, వరంగంటి సందీప్, వి.శ్వేత బానోత్ వెంకన్న, లయన్ ప్రవీణ్, శతారాశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ఏసీబీలో వలలో ముగ్గురు లంచావతారులు

### పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు, వనపర్తి జిల్లాలో ఒకరు..

### రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారులు






అక్షరదర్బార్, హైదరాబాద్: ఏసీబీ వలకు మూడు అవినీతి చేపలు చిక్కాయి. పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు, వనపర్తి జిల్లాలో మరో లంచగొండి ఆఫీసర్ అవినీతి నిరోధక శాఖకు రెడ్‌హ్యాండ్‌డ్‌గా పట్టుబడ్డారు. పెద్దపల్లి జిల్లాలో రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఎస్సారెస్పీ ఉద్యోగులు బుధవారం ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ ఘటన సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి కథనం ప్రకారం.. ఎస్సారెస్పీ కార్యాలయంలో డివిజన్ సూపరిండెంట్ శ్రీధర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్, రికార్డు అస్టెంట్ ఇజాజ్ పనిచేస్తున్నారు. అయితే రికార్డు అసిస్టెంట్ ఇజాజ్ ఇటీవల లీవ్ తీసుకున్నారు. దాన్ని ధృవీకరించేందుకు సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ ఇద్దరు రూ.20 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఇజాజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా ఈ మేరకు దాడులు నిర్వహించి పకడ్బందీగా వారిని పట్టుకుని ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. వనపర్తి జిల్లా ఘన్‌పూర్ మండల టీజీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ కొండయ్య రూ. 10 తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.

## ప్రధాన న్యాయమూర్తికి ఎస్పీ శుభాకాంక్షలు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా ప్రధానన్యాయమూర్తి, సెషన్స్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ రఫీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్పీ జిల్లా ప్రధానన్యాయమూర్తి అబ్దుల్ రఫీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించి శాఖపరమైన అంశాలపై మాట్లాడారు. ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ వెంట మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, డీసీఆర్బీ సీఐ సత్యనారాయణ, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ జీనాథ్ కుమార్, కోర్ట్ డ్యూటీ అధికారులు ఉన్నారు.





# ఇల్లీగల్ మర్డర్స్

- ప్రాణంతీస్తున్న వివాహేతర సంబంధాలు
- రోజురోజుకూ పెరుగుతున్న హత్యలు
- సంచలనం సృష్టిస్తున్న వరుస ఘటనలు
- నిన్న ఉమ్మడి జిల్లాలో రెండు కేసులు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్నాయి. అక్రమ బంధానికి అడ్డుగా ఉన్నారని అయినవాళ్లనే అంతమొందిస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల జిల్లాలో, రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు సంచలనం సృష్టిస్తున్నాయి. తాజాగా నిన్న ఒక్క రోజే ఇలాంటి రెండు ఘటనలు ఉమ్మడి జిల్లాలో వెలుగుచూడటం కలకలంరేపింది. తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కొడుకును .. పిన్ని (బాబాయ్ భార్య) మర్డర్ చేయించగా, కోడలిపై కన్నేసిన మామ ఆమెను ఎలాగైనా దక్కించుకోవాలని కన్న కొడుకునే కిరాతకంగా హత్య చేశాడు.

### కోడలిపై కన్నేసి కొడుకు హత్య

కోడలితో వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే నెపంతో కన్న కొడుకుని తండ్రి అతి కిరాతకంగా చంపాడు. ఈ ఘటన మంగళవారం రేగొండ మండలంలో జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రేపాక గ్రామానికి చెందిన కాసం ఓదెలు 108 వాహన డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పరకాల మండలానికి చెందిన దేవితో 14 ఏండ్ల కింద వివాహం జరిగింది. ఓదెలు విధులు నిమిత్తం వెళ్లిన సమయంలో కోడలు దేవితో మొండయ్య అసభ్యంగా ప్రవర్తించి లొంగదీసుకునేవాడు. విషయాన్ని భార్య.. భర్త తల్లిదండ్రులకు చెప్పడంతో పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. అయినా ముండయ్యలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో తండ్రీకొడుకుల మధ్య తరుచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే సోమవారంరాత్రి ఓదెలు పెళ్లిరోజు వేడుకలు జరుగుతుండగా ఇద్దరి మధ్య మాటామాట పెరిగి గొడవకు దారితీసింది. దీంతో మొండయ్య కొడుకు ఓదెలను మంగళవారం ఉదయం ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో రోకలిబండతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

### పిన్ని చంపించింది..

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని సొంత పిన్ని యువకుడిని దారుణంగా చంపించింది. కానిస్టేబుల్ మరో అయిదుగురు నిందితులు హన్మకొండ పోలీసులు నిన్న అరెస్టు చేశారు. మృతుడు సాయి ప్రకాష్ పిన్ని (బాబాయ్ భార్య)తో కానిస్టేబుల్ శ్రీనివాస్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయంలో సాయి ప్రకాష్ అతడి బాబాయి ఇద్దరు ములుగు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై విచారణ చేపట్టి సస్పెండ్ చేశారు. దీంతో అతడు సాయి ప్రకాష్ పై కక్ష పెంచుకున్నాడు. ఈక్రమంలోనే ఈనెల 15న సాయి ప్రకాష్ పిన్ని బాబాయ్ కలిసి కారులో హనుమకొండ దవాఖానకు వచ్చారు. ఈ విషయం నిర్మల కానిస్టేబుల్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. వెంటనే శ్రీనివాస్ మరో నిందితులు సాయి ప్రకాష్ కారును ఆటోలో వెంబడించారు. గోపాల్‌పూర్ క్రాస్ రోడ్ వద్ద అడ్డగించి సాయి ప్రకాష్‌ని ఎక్కించుకొని హసన్‌పర్తి శివారులో తీవ్రంగా కొట్టే శాలువాతో గొంతు బిగించి హత్య చేశారు. తర్వాత హుస్నాబాద్ సమీపంలో ఓ తండా వద్ద బావిలో మృతదేహాన్ని పడేశారు.

### కోడలిపై కక్షతో అత్తను అంతమొందించాడు

కాటారం మండలం ఆదివారంపేటలో వృద్ధురాలి హత్య కేసులో వివాహేతర సంబంధమే కారణమైంది. నిందితుడు మొరలే శివకు మృతురాలి కోడలు శ్రీలతతో పరిచయం అయింది. ఇద్దరు కలిసి కాగజ్ నగర్ లో మూడు నెలలపాటు సహజీవనం చేశారు. తరువాత నిందితుడు శివ వేధింపులు భరించలేక శ్రీలత అతన్ని వదిలి కాటారం మండలం ఆదివారం పేటకు వచ్చింది. తరువాత నిందితుడు శ్రీలతను ఎలాగైనా కలవాలనే ఉద్దేశంతో ఆదివారంపేటకి వచ్చి కలుద్దాం అని అడుగగా ఆమె నిరాకరించింది. అందుకు నిందితుడు కక్ష్య సాధింపు చర్యల్లో శ్రీలత వాళ్ళ అత్తని చంపితే ఆస్తి కోసమే శ్రీలత ఆమెను చంపింది అని, ఆ కేసు ఎలా అయినా శ్రీలత మీదకే వస్తుందని, ఆమెను ఏ రకంగా అయినా కేసులో ఇరికించి జైలుకి పంపాలనే ఉద్దేశంతో ఈనెల 12న రాత్రి మృతురాలి ఇంటికి వెళ్లి, ఆమె నిద్రపోతున్న సమయంలో గొడ్డలితో దాడిచేసి హత్య చేశాడు. దీంతో స్పాట్‌లోనే వృద్ధురాలు చనిపోగా, నిందితుడు ఘటనా గొడ్డలి అక్కడే పడేసి పారిపోయాడు. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించాడు.

### భర్త హత్యకు స్కెచ్..

వరంగల్‌లో ఫిబ్రవరి 20న రాత్రి డాక్టర్ సుమంత్‌రెడ్డిని కట్టుకున్న భార్యే మరో వ్యక్తితో మర్డర్‌చేయించింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని సుమంత్ రెడ్డి భార్య ఫ్లోరా మరియా ప్రియుడు సామ్యూల్‌కు సుపారీ ఇచ్చి భర్తను చంపించింది. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కటకటాలకు పంపారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.



# స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ

అక్షరదర్బార్, హైదరాబాద్: సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ బుధవారం హైదరాబాద్ నుంచి వర్చువల్ గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని చైర్మన్ ఎన్ బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్య నారాయణ, డైరెక్టర్ (పిపి,పా) కె.వెంకటేశ్వర్లు, సీపీపీ ఎ మనోహర్ కొత్తగూడెం నుంచి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.1975వ సంవత్సరంలో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాక సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివిన అనేక మంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారు. నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాలగా, పీజీ కళాశాలగా కూడా ఎదిగింది. తొలుత ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉంది. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారు.








# హై టెన్షన్

- రెండో రోజూ జల్లెడపడుతున్న వేలమంది భద్రతా బలగాలు
- 150 కిలోమీటర్లు భారీగా మోహరించిన పోలీసులు
- మూడు హెలీకాప్టర్లు, డ్రోన్లతో వీరికి ఆహారం, నీరు సరఫరా..
- రేపటి కల్లా టార్గెట్ స్థలానికి చేరుకునే అవకాశం
- ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ
- భయంతో వణికిపోతున్న ఆదివాసీ గ్రామాలు
- కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో హైఅలర్ట్
- దళాలు పారిపోకుండా రెండు జిల్లాల్లోనూ కేంద్ర, రాష్ట్ర బలగాలు

## అష్టదిగ్బంధంలో కర్రెగుట్టలు

## తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ బోర్డర్‌లో యుద్ధవాతావరణం

అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లా సరిహద్దు కర్రెగుట్టపై మావోయిస్టు కీలక నేతలతోపాటు పెద్ద సంఖ్యలో దళాలు తలదాచుకున్నాయనే సమాచారంతో భద్రతా దళాలు మూడు రోజులుగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచి సుదీర్ఘంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రేపటి వరకు పోలీసులు గుట్టలపైకి చేరుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన మూడు హెలికాప్టర్లు భద్రతా బలగాలకు ఆహారం, నీరు సరఫరా చేస్తుండగా, డ్రోన్ల సహాయంతో వారికి అందజేస్తున్నారు. మొత్తం కర్రెగుట్టలను జల్లెడపడుతూ పోలీసులు ముందుకు కదులుతుంటడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే పలుచోట్ల బాంబుల మోతమోగుతున్నట్లు గుట్టపై ఉన్న 12 గ్రామాలతోపాటు చుట్టపక్కల ఉన్న ఆదివాసీ గూడేల ప్రజలు భయాందోళనతో వణికిపోతున్నారు. ఈక్రమంలోనే కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. మావోయిస్టు దళాలు పారిపోకుండా రెండు జిల్లాల్లోనూ కేంద్ర, రాష్ట్ర బలగాలు మోహరించారు. మరోపక్క భద్రతా బలగాల దాడిని పౌర హక్కుల నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

### కాల్పులు ఆపాలి..

భద్రతా బలగాల దాడిని పౌర హక్కుల నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్రం నరమేధం ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కాల్పులు ఆపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మావోయిస్టుల శాంతి చర్చలకు పిలుపునిచ్చినా కూడా ఏకపక్షంగా కాల్పులు జరపడం సరికాదని అంటున్నారు. కాల్పులు విరమించి శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# జనావాసాల మధ్య విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

అక్షర దర్బార్, తొర్రూరు : వారంతా అభం శుభం తెలియని చిన్నారులు. నిరంతరం ఆడుతూ... పాడుతూ గడిపే పిల్లలకు కంటికి కనిపించని విద్యుత్ తో ప్రమాదం పొంచి ఉందని తెలియక ఆనందమే హద్దుగా సరదాగా ఆడుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని టీక్యా తండాలో కొన్నేళ్లుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదంగా మారింది. జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ రక్షణ కవచం ఏర్పాటు చేసిన ఫలితం శూన్యం. ఈ రక్షణ కవచాన్ని పట్టుకొని పిల్లలు ఆటలు ఆడుతున్నారు. ఇక్కడ ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా పెద్ద ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్ ఫార్మర్ ప్రక్క నుండి సీసీ రోడ్డు ఉండడంతో దారి గుండా వ్యవసాయ పనుల నిమిత్తం మనుషులతో పాటు పశువులు వెళ్తుంటాయి. ఈ క్రమంలో ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఏర్పాటు చేసిన కంచెకు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. వేసవికాలం కావడంతో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడం, పేలిపోవడం లాంటివి జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి ట్రాన్స్ ఫార్మర్ మరియు విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరో చోటుకు మార్చాలని తండావాసులు కోరుతున్నారు.



# చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ..

- మీటింగ్‌కు వరంగల్ వేదికవడం గర్వకారణం
- కాంగ్రెస్ అరాచక పాలనను ఇక్కడి నుంచే ఎండగడుదాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎల్కతుర్తిలో సభా ఏర్పాట్లు పరిశీలన
- విజయవంతం కోసం నేతలకు దిశానిర్దేశం



అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ బీఆర్ఎస్ చరిత్రలోనే నిలిచిపోతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. రజతోత్సవ సభ ఏర్పాట్లను ఇవాళ కేటీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభ విజయవంతంకోసం నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.

### సభ కోసం 2 వేల మంది వలంటీర్లు ..

కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని కేటీఆర్ అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్దఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2 వేల మంది వలంటీర్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రెడ్యానాయక్, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపునేని నరేందర్, నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి తదితరులున్నారు.